


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 22 | కర్నూలు | శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

**రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం**
**ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు**
**ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్**
**చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస**



వాషింగ్టన్,ఫిబ్రవరి13(శ్రీచక్ర) : అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానవ ంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు.

# వల్లభనేని వంశీని అరెస్టు చేసిన పోలీసులు



అమరావతి,ఫిబ్రవరి13(శ్రీచక్ర) ( వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లో ఆయన ఇంటికి చేరుకున్న పోలీసులు, నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆయనను తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ నిందితుడిగా ఉన్నారు. కొన్ని రోజుల కిందటే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి వంశీ కోసం గాలిస్తున్నారు. వంశీ ఆచూకీ పోలీసులకే కాదు.. సొంత పార్టీ నేతలకు కూడా తెలియలేదు. 2023, ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఫరూక్ కార్యాలయం ముందు గ్రామస్థుల ధర్నా

**ఇళ్ల స్థలాలపై న్యాయం చేయాలన్న కానాల గ్రామస్థులు**
**అందరికీ న్యాయం చేస్తామని మంత్రి హామీ**

నంద్యాల,ఫిబ్రవరి13(శ్రీచక్ర) ): అర్హులైన, న్యాయమైన లబ్ధిదారులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. కానాల గ్రామానికి చెందిన జగనన్న కాలనీ లబ్ధిదారులు గురువారం మంత్రి ఫరూక్ కార్యాలయం కు చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించారు. దీనితో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది.. పోలీసులు జోక్యం చేసుకొని ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పినా లబ్ధిదారులు వినిపించుకోలేదు. చివరకు మంత్రి ఫరూక్ ఆందోళన చేస్తున్న లబ్ధిదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో కాంగ్రెస్, వై సీపీ ప్రభుత్వాలు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతరులకు కేటాయించారని, ఈ స్థలాల్లోకి రావద్దంటు రెవిన్యూ అధికారులు పోలీసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. అలాగే స్థానిక టీడీపీ నాయకులకు ఇక్కడ స్థలాలు లేవు.. వారి కోసం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, ఈ కాలనీలను వాడుకుంటామని అంటున్నారని కానాల ప్రజలు మంత్రతికి తెలిపారు. ఒకవేళ తమకు అక్కడే ఇళ్లు కావాలంటే 50 వేలు ఇవ్వండంటూ టిడిపి నేతలు బెదిరింపులకు దిగుతున్నారని, తమ స్థలాలు తమకే ఇవ్వాలని తాము ఇళ్లు కట్టుకుంటామని లబ్ధిదారులు మంత్రి ఫరూక్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.. కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీ లలో ఎవరైతే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి, ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

# మా సమస్యలను పరిష్కరించండి

**124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి**
**నితిన్ డ్కరీకి లారీ ఓనర్స్ అసోసియేషన్ వినతి**

విజయవాడ,ఫిబ్రవరి13(శ్రీచక్ర) : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ లారీ ఓనర్స్ అసోసియే షన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశారు. లారీలపై ఆధారపడి లక్షలాది మంది జీవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు అమలైతే దేశవ్యాప్తంగా వాహన యజమానులు, డ్రైవర్లకు తీవ్రమైన ఇబ్బందులను కలుగుతాయని ఈ నేపథ్యం లోనే కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతు ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరి లేఖ రాశారు. ఈనెల 7న కేంద్ర ప్రభుత్వం 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంట్లో 12 సంవత్సరాల పైబడిన వాహనాలపై తీవ్రమైన పరిమితులు విధించబడ్డాయి. దీనివల్ల లారీలపై ఆధారపడి జీవిస్తున్న వారికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వల్ల సంభవించే సమస్యల పరిష్కారానికై లారీ ఓనర్స్ లేవనెత్తిన డిమాండ్స్ చూసినట్లతైతే.. లక్షలాది మంది ఓనర్-కమ్- డ్రైవర్లు తమ వాహనాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నిబంధనలు అమలైతే వారు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. వారి కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. పాత వాహనాలను నిషేధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు రవాణా ఛార్జీలు పెరిగి ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ఖఅ÷ూ, ఇతర ప్రజా సేవలకు అంతరాయం కలుగుతుంది. అటోమే టెడ్ టెస్టింగ్ స్టేషన్లు ం÷ూ పూర్తిగా రద్దు చేయాలి లేదా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో నడిపేలా చూడాలి. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం వాహన యజమానులపై ఆర్థిక దోపిడీకి దారితీస్తోంది. కొత్త నిబంధనల వల్ల లక్షలాది వాహన యజమానులు ఆర్థికంగా నష్టపోతారు, వారిపై అదనపు భారం పడుతుంది. వాహన యజమానులు ఇప్పటికే అతిగా వసూలు చేస్తున్న టోల్ చార్జీలపై అసంతృప్తిగా ఉన్నారు. కొత్త నిబంధనలు మరింత భారం పెంచి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచే ప్రమాదం ఉంది మాత్రవే నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు చేయాలని లేదా వాహన యజమానులకు ఆర్థిక భారం పడకుండా సవరించాలని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి సంబంధించిన దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఒంగోలు గిత్తకు 41 కోట్లు... సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి,ఫిబ్రవరి13 ): ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. ఇది తెలుగువారికి గర్వకారణమని సిఎం అన్నారు. ఈ జాతి పరిరోణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల క్లళెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

**స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం**

తంజావూరు,ఫిబ్రవరి13 (శ్రీచక్ర) : దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్ఠి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు..



# వల్లభనేనిని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో?

**ఆయనపై ఏ కేసుందో అర్థంకావడం లేదు**
**మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు**



గుంటూరు,ఫిబ్రవరి13(శ్రీచక్ర) గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఎందుకు అరెస్టు చేశారో అర్థం కాలేదు అని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వంశీ టీడీపీ కార్యాలయ దాడి ఘటనలో బెయిలుపై ఉన్నారు.. ఆయన అరెస్టు పట్ల అందరం దిగ్భ్రాంతి చెందాం.. టీడీపీ దాడి ఘటనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి మెజిస్ట్రేట్ వద్దకు వెళ్ళి తాను అసలు ఫిర్యాదు చేయలేదని చెప్పారు.. టీడీపీ వాళ్ళు దొంగ కేసు పెట్టించారని తెలుసుకున్నారు.. ఇది ఒక ఫాల్స్ కేసు అని ప్రపంచానికి తెలిసిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే వాళ్ళ సోదరుడిని బెదిరించి మరో తప్పుడు కేసు పెట్టించారు.. వంశీ టీడీపీ నేతలను దూషించటం ఏంటని వాళ్ళు కక్ష్య కట్టారు.. ఎన్నోసార్లు న్యాయస్థానాలకు వెళ్లిన వంశీ బెయిలు తెచ్చుకోగలిగారు.. టీడీపీ వాళ్ళు పోలీసులతో కుమ్మక్కై ఇదంతా చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, పోలీసులు వల్లభనేని వంశీని కలవకుండా అతడి భార్యను అనుమతించడం లేదని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. మేము మా రిప్రెసెంటేషన్ ఇవ్వటానికి అపాయింట్మెంట్ తీసుకుని వచ్చాం.. టైం ఇచ్చిన డీజీపీ మమ్మల్ని కలవలేదన్నారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కారు డ్రైవర్ ని తిట్టి ఆయన మీదే కేసు పెట్టాలని చింతమనేని ప్రభాకర్ చూస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ ను చింతమనేని తిట్టిన వీడియోలు రాష్ట్రం మొత్తం చూశారు.. అయినా తిరిగి ఆయన మీదే కేసులు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.. టైం ఇచ్చిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మా రెప్రజెంటేషన్ తీసుకోకుండా వెళ్ళిపోయారు.. కార్యాలయంలో ఎవరినైనా మా రెప్రజెంటేషన్ తీసుకోమని కోరాం.. ఏ అధికారి కూడా మా రెప్రజెంటేషన్ తీసుకోలేదు.. పోలీసుల వ్యవహారం మరీ దుర్మార్గంగా ఉంది అని అంబటి రాంబాబు విమర్శించారు. అయితే, ప్రజాస్వామ్యంలో పోలీసులు ఇలా వ్యవహరించటం దారుణం అని మాజీమంత్రి అంబటి అన్నారు. వంశీని ఉదయం 6 గంటలకు అరెస్టు రాత్రిలోపు కోర్టుకు హాజరు పరచాలి..

# వల్లభనేని అరెస్ట్ కక్షపూరిత చర్య

**రాజకీయాల్లో ఇలాంటివి పనికిరావు**
**మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ**

విశాఖపట్టణం,ఫిబ్రవరి13 )(శ్రీచక్ర) : వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ పై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు . గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు.,. నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ÷ల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

# సంపాదకీయం

## నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రైయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే.ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తేలుతున్న విషయం.

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

**ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మోసాలను అరికట్టాలి**
**అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను అమలు చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): వినియోగదారుల హక్కులను పరిరక్షించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, కూరగాయలు అమ్మే దుకాణాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు ..హోటళ్ళు,సూపర్ మార్కెట్లు, ఎంఎల్ఎస్ పాయింట్స్, పెట్రోల్ బంక్లు,మార్కెట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, తూకాల్లో మోసాలు, కల్తీ ఆహారం, ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయం లాంటి మోసాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో సంబంధిత శాఖల అధికారులతో పాటు కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యులు కూడా ఉండాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో మిర్చి, పత్తి , ఇతర ధాన్యాల సేకరణ సమయంలో పెద్ద ఎత్తున జరిగే అమ్మకాల్లో తూకాల్లో ఎక్కువ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..లక్ష్యాలకు మించి తనిఖీలు నిర్వహించి, అక్రమాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కేసు నమోదు చేసి, కేవలం రూ.5 వేలు ఫైన్ వేస్తే చాలదని, కఠిన చర్యలు తీసుకునే విధంగా ఐపీసీ సెక్షన్లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వినియోగ దారులకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను కూడా అమలు పరచాలని కలెక్టర్ ఆదేశించారు. దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసే సమయంలో సదరు దుకాణాల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పిస్తున్నారా ?లేదా? పరిశీలించాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..అన్ని ప్రభుత్వ సంస్థల్లో తాగునీటి ఏర్పాటు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రైవేట్ సంస్థల్లో కూడా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..హాస్పిటల్స్ లో దివ్యాంగుల కోసం ర్యాంపులు, తాగునీటి వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.. స్కానింగ్ సెంటర్ల లో తగిన సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా పత్రికల్లో వస్తున్న ఫిర్యాదులను పరిగణన లోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిఎంహెచ్వో ను ఆదేశించారు.. వేసవి కాలం వస్తున్నందున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లను కూడా తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా, క్లోరినేషన్ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనాల ద్వారా సరుకులు తూకం చేసేటపుడు గోనె సంచులు వేయడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా తూకాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. వినియోగదారులు కూడా మోసాలు జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. గ్యాస్ సిలిండర్ కు వాచర్ వేయకుండా సరఫరా చేస్తున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్యాస్ ఏజెన్సీ లకు తగిన చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ,హెల్త్, ఆర్టీసీ, మున్సిపాలిటీ లు తదితర అన్ని శాఖలు వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖలు యాక్షన్ టేకన్ రిపోర్ట్ లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.. 220 పాఠశాలలో కన్స్యూమర్ క్లబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఆయా శాఖల ఆధ్వర్యంలో హోటళ్ళు, బస్ స్టాండ్లు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అదనపు మున్సిపల్ కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రాజు, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, వినియోగదారుల పరిరక్షణ మండలి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## మా తాత,ముత్తాతల నుంచి విముక్తి కలిగించి నాకు ఆస్తిలో మా వాటా మాకు ఇప్పించండి మహాప్రభు...!

**బాధితురాలు అయినా ఓంనగర్ వాసి నీలకంఠ తాతాజీ కూతురు అన్నపూర్ణ,**

ఎమ్మిగనూరు,(పెద్దకడబూరు)ఫిబ్రవరి,13 (శ్రీచక్ర):-పెద్దకడబూరు మండల పరిధిలోని ఓంనగర్ నివాసి అయిన నీలకంఠ తాతాజీ(బాబా) రెండో భార్య కూతురు అయినా అన్నపూర్ణ మీడియా ముఖంగా మాట్లాడుతూ ఓంనగర్ గ్రామంలో మా నాన్నకు ఇద్దరు భార్యలు ఉండడంతో మాకు ఓంనగర్ గ్రామంలో దాదాపుగా కోట్ల రూపాయల విలువ చేసే వనీద ఎకరాల వ్యవసాయ భూమి,నాలుగు ఎకరాల్లో ఆశ్రమాలు ఉన్నాయని, అయితే మా నాన్న గారి మొదటి భార్య వారసులైన టి. సందీప్,టి.రుద్రేష్,టి.విజ్జులు ఆక్రమించి 100 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. మేము రెండో భార్యకు ఇద్దరు కూతుర్లు ఉండగా వారిలో ఒకరు శాంతి, మరొకరు అన్నపూర్ణ వీరిద్దరూ రెండో భార్య కూతుర్లు కావడంతో వీరికి భూమి పంపకాల్లో ఎటువంటి వాటాలు ఇవ్వకుండా రోడ్డున పడేశారని బాధితురాలు అయినా రెండో కూతురు అన్నపూర్ణ మీడియా ఎదుట బోరున విలపించింది. మా ఇద్దరి రెండో భార్య కూతుర్లు అయినందుకు మాకు 100 ఎకరాల మా నాన్న ఆస్తిలో మాకు ఎటువంటి వాటాలు ఇవ్వకుండా రోడ్డున పడేసి మా ఇద్దరి కూతుర్ల పరిస్థితి చేయి ఆడితే గాని డొక్కాడని పరిస్థితి గల జీవనంలో కొనసాగుతున్నాము. మేము రెండో భార్య కూతుర్లుగా పుట్టినందుకు మేము చేసిన తప్పా అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ఇద్దరి కూతుర్లకు మా నాన్న ఆస్తిలో వాటాలు ఇవ్వకుండా రోడ్డున పారేసి అధోగతి పాలు చేశారని, మాకు కనీసం పూటగడవడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మా ఇద్దరి కూతుర్లు పడుతున్న అష్ట కష్టాలపై ప్రభుత్వ అధికారులు దయచూపి సంబంధిత పోలీసు అధికారులు కానీ, రెవెన్యూ శాఖ అధికారులు కానీ,న్యాయ వ్యవస్థ ద్వారా కానీ మాకు చట్టం, న్యాయం పరంగా మాళి7:09 మా నాన్న వాటలో మాకు రెండో భార్య కూతుర్లకు రావాల్సిన



వ్యవసాయ భూమిని మాకు ఇప్పించే విధంగా పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని అధికారులను రాష్ట్ర ప్రజా ప్రభుత్వాన్ని, న్యాయపరమైన వ్యవస్థను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు

### నగరపాలక మేనేజర్ ఎన్.చిన్నరాముడు



కర్నూలు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): నగరంలో అవసరమైన చోట్ల మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆయనను 29వవార్డు వెంకటేశ్వర నగర్ వాసులు, భారత కమ్యూనిష్టు పార్టీ నాయ కులు కలిశారు. ఆంజనేయ స్వామి గుడి వెళ్ళే రహదారిలో మురుగు కాలువలు లేక మురుగునీరు రహదారిపైకి వస్తుందని వారు మేనేజర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, స్థానికులు సులోచనమ్మ, పద్మ, జయలక్ష్మి, రాజు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

### ఎం ఎల్ ఏ గౌరు చరిత రెడ్డి



కల్లూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 19వ వార్డులోని గౌతమి నగర్‌లో రూ.24 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గురువారం నగరపాలక మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం



) శ్రీశైలం స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమము× క్షేత్రపరిధిలోని పలు ప్రాంతాలలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు× పారిశుద్ధ్యం కోసం క్షేత్రాన్ని 6 జోన్లు, 11 సెక్టార్లు. 66 ప్రదేశాలుగా విభజన.స్వచ్ఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది.తరువాత ప్రసాద విక్రయకేంద్రాలు, ఆలయమాడవీధులు, క్యూకాంప్లెక్సు, సాక్షిగణపతి ఆలయం, హాటకేశ్వరం, శిఖరేశ్వరం మొదలైన చోట్ల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ స్వచ్ఛశ్రీశైలం కార్యక్రమములో భాగంగా ప్రతి గురువారం కూడా ఈ స్వచ్ఛసేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు.కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది.పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం శాఖాధిపతులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగింది. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమములో పలు ప్రధాన రహదారులు ఆలయమాడవీధులు, గంగాధరమండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం, దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు, విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి.ఆర్.ఓ కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరీసదన్ పరిసరాలు, మల్లికార్జునసదన్ పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, ఆర్టీసి బస్టాండు, పాతాళగంగమెట్లమార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన 60 చోట్లకు పైగా ఆయా ప్రదేశాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది.

## ఆస్థి కోసం ఆగిన అంత్యక్రియలు

వరంగల్ ఫిబ్రవరి 13, నాలుగు రోజులుగా తండ్రి మృతదేహం ఇంటి వద్ద పెట్టి, భూమి రిజిస్ట్రేషన్ కోసం మొదటి భార్య కొడుకు తహసిల్దార్ కార్యాలయంకు చేరుకున్నారు. మృతుడు యాదగిరి రెండవ భార్య పద్మ ను చంపుతామని, బెదిరించి బలవంతంగా తాసిల్దార్ కార్యాలయంకు తీసుకొచ్చినట్లు బాధితురాలు చెబుతుంది.కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వెలికట్ట యాదగిరి సోమవారం హైదరాబాదులో నిమ్స్ హాస్పత్రిలో అనారోగ్యంతో మృతిచెందగా..ఆస్తి రిజిస్ట్రేషన్ చేసే వరకు అంత్యక్రియలు చేయకుండా కొడుకు అడ్డుకున్నాడు. దీంతో మృతుడు యాదగిరి అంత్యక్రియలు నాలుగు రోజులుగా ఆగిపోయాయి. ఆయన మృతదేహం ఇంటి వద్ద ఉండిపోయింది. మృతుడు రెండవ భార్య పద్మ రిజిస్ట్రేషన్ చేసేందుకు బలవంతంగా చెబుతున్నాడు. పెద్దల సమక్షంలో 1.30 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసేలా ఒప్పందం చేసుకున్న తీరా తాసిల్దార్ కార్యాలయం వచ్చాక పద్మ కరాకండిగా చెప్పడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. తండ్రి అంత్యక్రియలు చేయకుండా మొదటి భార్య కొడుకు శోభారాణి తగు పెట్టుకోవడం మానవ సంబంధాలు ఎలా ఉన్నాయో గుర్తు చేస్తున్నాయి.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

# సామాన్యులకు,రైతులకు, రైతు కూలీలకు,కౌలురైతులకు ప్రయోజనం చేకూరని ఈ బడ్జెట్ మాకెందుకు అంటున్నరైతు కూలీ సంఘం నాయకులు,

× ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం,
× కేంద్ర బడ్జెట్ పై ఫిబ్రవరి 13న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
× సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు.



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,13 (శ్రీ చక్ర):- కేంద్ర ప్రభుత్వం వికసిక్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ (50,65,345 కోట్లు)సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్యులకు, రైతు కూలీలకు,కౌలు రైతులకు, కార్మికులకు,మహిళలకు ఏం ప్రయోజనం లేదని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న తెలిపారు.గురువారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసిందని,విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించిందన్నారు. విశాఖ రైల్వే జోన్,కడప స్టీల్ ప్లాంట్,వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదని తెలిపారు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది.దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసారంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నది.ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించిందని తెలిపారు. వ్యవసాయ కూలీల,కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా చేశారని తెలిపారు.అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదన్నారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, ఈ బడ్జెట్లో సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమే. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం,పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేకుండా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు,కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. భారత బీమా రంగంలోకి 100% ఎఫ్డిఐలను అనుమతిస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేయడానికి కేంద్రం ముందుకెళ్తున్నది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నది. పేదలు,యువత,రైతులు,మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారికి మొండి చేయి చూపారు. కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూరే బడ్జెట్, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి.ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల అమలుకు సంబంధించి, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు, ఏఐకెఎమ్ఎస్ జిల్లా నాయకులు నాగేంద్ర,పెద్దరెడ్డి, విజయప్ప,పి.వై.ఎల్ నాయకులు మునెప్ప,ప్రభుదాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరంలో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేయండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరం లో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్ల కు సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రుణాల మంజూరు గురించి బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.. అగ్రికల్చర్(న్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి 24 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని, ఇంకా 60 కోట్లు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని, మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.. అదే విధంగా అగ్రికల్చర్ టర్మ్ లోన్లు కూడా 69 శాతం మంజూరు చేశారని, నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అగ్రికల్చర్(న్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అలాగే రెన్యూవబుల్ ఎనర్జీ కి సంబంధించి కూడా 15 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, రుణాలు మంజూరు చేసి రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.. ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, కరూర్ వైశ్యా బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్ లు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని, లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లో వెనుక బడి ఉన్నారని, లోన్ లు ఇప్పించలేనపుడు కార్డులు ఇచ్చి ఉపయోగం ఉండదని కలెక్టర్ వ్యాఖ్యానించారు.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కార్యక్రమానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు.. ఇందుకు సంబంధించి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎస్ బి ఐ బ్యాంక్ లో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, ఈ నెలాఖరు లోపు అన్నింటికీ రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. పిఎమ్ విశ్వకర్మ యోజన కు సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి కొల్లేటరల్ షూరిటీ కారణంగా బ్యాంకర్లు రుణాల మంజూరుకు ముందుకు రావడం లేదని, ఈ అంశంపై రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్, ప్రధానమంత్రి ముద్ర యోజన కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.. ఎడ్యుకేషన్ లోన్ లు ఇచ్చి పేద విద్యార్థులను ప్రోత్సహించాలని, లక్ష్యాలను నిర్దేశించుకొని ఎడ్యుకేషన్ లోన్ లు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. స్టాండ్ అప్ ఇండియా కి సంబంధించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి లోన్ లు ఇవ్వడంలో కూడా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు..రుణాలకు సంబంధించి వాయిదా మొత్తాలు సకాలంలో తిరిగి చెల్లించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరంలో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి మానవత్వాన్ని చూపించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..చిన్న చిన్న మొత్తాల కొరకు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు నిత్యం వార్తల్లో చూస్తుంటామని, నిజంగా అవసరం ఉన్న వారు లోన్ కొరకు బ్యాంక్ ల వద్దకు వస్తే, అటువంటి వారికి లోన్ లు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ ఆఫీసర్ అభిషేక్, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, ఎల్ డి ఎమ్ రామచంద్ర రావు, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఎంవిఐ, కె రవీంద్ర కుమార్



కర్నూలు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 28వ రోజు కొనసాగుతున్నాయి. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్ పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, సర్వేర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు డ్రైవర్లు, ప్రజలు వాహనదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, డ్రైవర్లకు వాహనాదారులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. అనంతరం ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు మాట్లాడుతూ వాహనదారులు వాహనలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ను కట్టుకోవాలని వాహన యజమానులకు తెలియజేశారు. వాహనానికి సంబంధించిన రికార్డు కరెక్టుగా ఉండి ఇన్సూరెన్స్ ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహంలో ఉండే మనుషులకు మరియు వాహనం ఎదుటివారికి గాయపడిన, చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారు గాయపడిన, చనిపోయిన, కుటుంబానికి ప్రమాద బీమాను అందిస్తారు. వాహన రికార్డులో ఏ ఒక్కటి లేకున్నా ప్రమాద బీమా వర్తింపదని వారు అన్నారు.కొత్త వాహనాలు కోన్నప్పుడు ఫుల్ ఇన్సూరెన్స్ కట్టిస్తారు, దాని తర్వాత రెండు మూడు సంవత్సరాల తర్వాత వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా కట్టుకోవాలని యజమానులకు తెలిపారు. వివాహనాలకు ఇన్సూరెన్స్ కట్టేటప్పుడు వాహనానికి సంబంధించిన రికార్డు అనగా ఆర్సి బుక్, పొల్యూషన్, రోడ్డు పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాం డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ సర్వేర్ ఎంఎ ఆఫీజ్, ఎమ్మెస్ఎ మోటర్ కంపెనీ మేనేజర్స్ షకీల్ అహ్మద్, ఇలియాజ్ అహమ్మద్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ కృష్ణ, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శబజ్ మహమ్మద్, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ సుంకన్న, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ సేల్స్ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ మహబూబ్ బాషా, ఇఫ్కో టోకియా క్లెయిమ్స్ మేనేజర్ ఇంతియాజ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం బి సుధాకర్ రెడ్డి. నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోం గార్డ్లు. డ్రైవర్లు మరియు యజమాన్యం, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వేను నిర్వహించిన న్యాయమూర్తి



కర్నూలు,ఫిబ్రవరి13(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు గురువారం ఇల్లూరు నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి ఇందిరాగాంధి నగర్ వరకు ఇంటింటి సర్వే నిర్వహించిన న్యాయ సేవ అధికారసంస్థకార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి.అనంతరం న్యాయ మూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమ రావతి వారి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వలుంటీర్లు, ఆశ వర్కర్ర్లు , ఎ.ఎన్.ఏం.,లు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లచే టీమ్లను ఏర్పాటుచేసి కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో సోమవారంఈ నెల10నుండి24 తేదీ వరకు జరిగే సర్వేలో ప్రాథమిక దశ లో గుర్తించ గలిగిన వైకల్యాలను ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల డి.ఈ.ఐ.సి.సెంటర్ కు పంపించడం జరుగుతుందన్నారు. శారీరక, మానసిక, వినికిడి గ్రహణ ముగ్రి,మాట ఉచ్చారణ సమస్యలు గల పిల్లలను డి. ఈ. ఐ.సి సెంటర్ ద్వారా ఉచితంగా పరిష్కరించి చిన్నారుల జీవనం ను మెరుగు పరచడమే లక్షముగా ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిర్మల, శివ సుదర్శన్, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు,ప్యారా లీగల్ వాలంటీర్స్ హేమంత్, గోపి , డైస్ సెంటర్ మేనేజర్ ఇర్ఫాన్,అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సౌమ్య,ఏ. ఎన్. ఎం లు బుజ్జమ్మ, జీవిత, ఆశ వర్కర్స్ ప్రశాంతి, పుష్పవతి,అంగన్వాడీ వర్కర్ శకుంతల పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష, రూ.1,500లు జరిమాన

**ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరింపు**
**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం**



కర్నూలు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పెద్దకడుబూరు పోలీసులు ముద్దాయికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టారు. ముద్దాయి పెద్దకడుబూరు మండలము, గంగులపాడు గ్రామానికి చెందిన చెందిన కురువ నాగేశ్.హత్యకు గురి కాబడిన మహిళ కురువ జయలక్ష్మి, వయస్సు.36 సం,,లు, చి/నీ కురువ నాగేశ్, గంగులపాడు గ్రామము, పెద్దకడుబూరు మండలము. ఇద్దరు భార్యభర్తలు.ముద్దాయి కురువ నాగేశ్ ఏ పని చేయకుండా మద్యం త్రాగివచ్చి, తరుచూ భార్య కురువ జయలక్ష్మిని కొడుతూ ఉండేవాడు. కురువ జయలక్ష్మి గంగులపాడు గ్రామములో క్రొత్త ఇల్లు కట్టుకుంటూ ఉండగా, ముద్దాయి నాగేశ్ ఇంటి పని చేయకుండా, మద్యము త్రాగి వచ్చేవాడు.20.02.2024 వ తేదీన కురువ జయలక్ష్మి, తన భర్త నాగేశ్ ను ఇంటి పని చెయ్యమని చెప్పినందున, నాగేశ్ కోపగించుకుని, ఇంట్లో రాత్రి అందరూ నిద్రపోయిన తరువాత, నాగేశ్ గొడ్డలితో తన భార్య కురువ జయలక్ష్మిని నరికి హతమార్చినాడు. సదరు ఘటనకు సంబందించి కురువ జయలక్ష్మి తండ్రి అయిన కురువ యల్లప్ప ఫిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ శివరాములు కేసు నమోదు చేయగా, అప్పటి కోసిగి అఎ సీఐ ప్రసాద్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుత పెద్దకడుబూరు ఎస్ ఐ .నిరంజన్ రెడ్డి కేసుకు సంబందించిన సాక్షులను క్రమం తప్పకుండా వాయిదాలకు కోర్టులో హాజరు అయ్యేలా చూసి, ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. అన్ని కోణాల్లో విచారించిన ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.1500/- లు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, పెద్దకడుబూరు పోలీసులను, కోర్టుమానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# దొరికిన సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగింత

**నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను అభినందించిన ....**

కర్నూలు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర): గురువారం కర్నూల్ పాత బస్టాండ్, పెద్ద పడకన కు చెందిన మక్బూల్ మసీదుకి పోయి నమాజ్ చేసుకొని వస్తూ ఉంటే దారిలో ఒక మొబైల్ ఫోన్ దొరికింది. కర్నూలు ఎర్రబురుజుకి చెందిన మహేశ్వర ఆచారి ఓల్డ్ ఆంధ్రబ్యాంకు దగ్గర తన పిల్లలతో బయటకు వెళ్ళినప్పుడు మొబైల్ పోగొట్టుకున్నాడు. బాధితుడు మహేశ్వర ఆచారి వివరాలను పోలీసులు తెలుసుకున్నారు. బాధితుడైన మహేశ్వ ఆచారిని కర్నూలు డిసీప్ కార్యాలయానికి పిలిపించి కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్ ను అందజేశారు. నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ అభినందించారు.



# ఫాస్టాగ్‌లో కొత్త నిబంధనలు అమలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(శ్రీచక్ర):( కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. ఈ నిబంధన గురించి వాహనదారులు తెలుసుకోవడం ముఖ్యం. ఫాస్టాగ్‌ను చివరి నిమిషంలో రీఛార్జి చేసే అలవాటు ఉన్న వారు దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే రీఛార్జి చేసుకోవడం మంచిది.

## విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రేడియో దినోత్సవం



భీమవరం ఫిబ్రవరి 13,(శ్రీ చక్ర )విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా రేడియోకు రేడియో అభిమానులు పూలమాలవేసి రేడియో దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారుడు, రిటైర్డ్ ఉద్యోగి చాన్ బాషా, అరసవల్లి సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం అతి సామాన్యుల నుండి, ధనిక కుటుంబాలకు చెందిన ఇళ్లల్లో తప్పనిసరిగా రేడియో ఉండేదని, ఉదయం సుప్రభాతం తో మొదలైన కార్యక్రమాలు సినిమా పాటలు, కవితలు, భక్తి రంజని, కథానికలు ,నాటికలు, ప్రముఖుల ఇంటర్వ్యూలు, ప్రశ్నలు జవాబులు, ఇష్టాగోష్టి ,వంటల కార్యక్రమాలు, వాతావరణ సమాచారం, నిత్యావసర సరుకులు కూరగాయల రేట్లు, తుఫాన్ హెచ్చరికలు, ఎప్పటికప్పుడు తెలియజేసే వారని, రేడియోలోని ప్రసార కార్యక్రమాల కోసం శ్రోతలు ఆసక్తిగా ఎదురు చూసేవారని రేడియో తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం రేడియో అభిమానులు ఈ.ఓ. ఛానల్ ద్వారా రేడియో వైభవాన్ని వెలుగులోకి తీసుకు వస్తున్నారని, ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న రేడియో ప్రసారాల వల్ల సమాజానికి ఎటువంటి నష్టాలు ఇబ్బందులు, కలగలేదని, రేడియో శ్రోతల జీవితాలు ఎంతో ఆనందంగా గడిచాయని, ఈ సందర్భంగా వెనుకటి తరం వారితో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్లు సూర్యనారాయణ,రామ్మోహన్రావు,ఉ.విజయకాంత్,ఎ. ముత్యాల రావు,ఉ.ఔ. పంచేశ్వరరావు,ఐ. వరప్రసాదరావు, రామ్మోహన్రావు, వెంకటరత్నం, ఏసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ధ్యేయం....!

**నిరుద్యోగ నిర్మూలన, ఉద్యోగ కల్పనా లక్ష్యం.**

**ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలిపిద్దాం.**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రాపురం, ఫిబ్రవరి 13( శ్రీచక్ర)సకల జనుల శ్రేయస్సు లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పాలన సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామచంద్రపురం లోని వికాస్ జూనియర్ కళాశాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గత వైసిపి పాలనలో విద్యారంగం దయనీయస్థితిలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొందని అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ పట్ట బద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న నాయకుడని, ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. తొలుత రామచంద్రపురం ఎన్నికల ఇన్చార్జి కాకినాడ రామారావు ఎమ్మెల్సీ ఎన్నికల తీరు, ఓటు వేసే విధానాన్ని వివరించారు. రాష్టాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు తన అపార అనుభవం ద్వారా విదేశీ పెట్టుబడులు రప్పించి నిరుద్యోగ నిర్ములన కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వికాస విద్యాసంస్థల అధినేత వాసంశెట్టి వెంకటరమణ, కళాశాల సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై అవగాహన





కోట ఫిబ్రవరి 13 (శ్రీచక్ర): కోట మండలంలోని కోట జడ్పీ హైస్కూల్,చిట్టేడు జడ్పీ హైస్కూల్ నందు మండలంలోని అంగన్వాడి టీచర్లకు అంగన్వాడి సిడిపిఓ మునికుమారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ల కృష్ణమ్మ,కవిత ఆధ్వర్యంలో పోషన్ భీ పడాయి భీ అనే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో 0-6 సంవత్సరాల పిల్లలుకు అంగన్వాడీ స్కూల్ లో విద్యాభ్యాసం ఎలా నిర్వహించాలి,ఎలాంటి పోషణ అందజేయాలి అనే విషయాల పైన శిక్షణ అందించడం జరిగింది.అదేవిధంగా పూర్వ బాల్య దశ లోని పిల్లలు యొక్క విధి విధానాలను అంగన్వాడి టీచర్లకు వివరించారు.ఈ అంశాలన్నీ జడ్పీ హైస్కూల్ లో ఉన్న టీవీ డిస్ప్లే ద్వారా పిల్లలుకు ప్రారంభ దశలో వారి యొక్క బాల్యదశ వికాసాలును గుర్తించాలని,అంతేకాకుండా పిల్లలు యొక్క సంజ్ఞానాత్మక వికాసాన్ని ముందుగా గుర్తించే విధంగా పిల్లల యొక్క విద్యార్థి దేశంలో వారి యొక్క నైపుణ్యతను పెంపొందించే విధంగా చూడాలన్నారు.అదేవిధంగా మండలంలో రెండు చోట్ల ఈ యొక్క ట్రైనింగ్ జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ కవిత కృష్ణమ్మ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం మూడు రోజులు జరుగుతుందన్నారు.ఒక్కొక్క చోట 35 మంది చొప్పున 70 మంది రెండు చోట్ల ట్రైనింగ్ పొందుతున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్లు కవిత,కృష్ణమ్మ,అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి,కోమది,రూప,ఆర్.వి.రమణమ్మ,తదితరులు ఉన్నారు.

## జిల్లాలో నష్టపోయిన పౌల్ట్రీ యాజమాన్యాల రుణాలను రీ షెడ్యూల్ చెయ్యాలి

**కోళ్ళపెంపకంపై ఆదారపడి పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి జే ఎన్.వి. గోపాలన్.**




భీమవరం ఫిబ్రవరి 13 (శ్రీ చక్ర )బర్డ్ ఫ్లూ అరికట్టే చర్యలను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం జిల్లా కమిటీ తరఫున ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ బర్డ్ఫ్లూ జిల్లాలో ఫౌల్ట్రీ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. ఇప్పటికే కొన్ని రోజులుగా కోళ్ళు మృతిచెందడంతో ఫౌల్ట్రీ రైతులు ఆర్థికంగా నష్టపోయారని, ఈ రంగంపై ఆదారపడ్డ వివిధ రకాల కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే దీనిపై ప్రభుత్వం స్పందించి రైతాంగాన్ని, కార్మికులను ఆదుకోవాలన్నారు. ఒక పక్క కోళ్ళు చనిపోయి నష్టపోయిన రైతాంగాన్ని అదుకోకుండా అధికారులు 3 నెలలపాటు కోళ్ళఫారాలు మూసివేయాలని ప్రకటించడంతో పౌల్ట్రిరైతాంగం మరింత ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే వీరిని అదుకోవాలని కోరారు. గోదావరి జిల్లాల నుంచే కోట్ల కోళ్లను పౌల్ట్రీ ల్లో పెంచుతున్నారని ఇవే దేశంలో ఇతర అనేక రాష్ట్రాలకు సరఫరా చేస్తారని తెలిపారు. పిల్లల పౌష్టికాహారం కోసం ఒక్కరోజులో సుమారు రెండున్నర కోట్ల గుడ్లను ఎగుమతి చేస్తున్నారని అన్నారు. వేలాదిమంది కార్మికులు దీనిపై ఆధారపడ్డారని అకస్మాత్తుగా మూసివేత ప్రకటన వేలాది కుటుంబాలకు ఉపాధి లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పౌల్ట్రీ యాజమాన్యాలను, వాటిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని గోపాలన్ విజ్ఞప్తి చేశారు. బర్డ్ఫ్లూవల్ల చనిపోయిన కోళ్ళను మురుగు కాల్వల్లో, పంటకాల్వల్లో పడవేయకుండా ఖననం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బర్డ్ ఫ్లూ పై గ్రామాల్లో అనేక అపోహలు ప్రచారం జరుగుతున్నాయని వీటిపై తక్షణం జిల్లా యానిమల్ హస్బండరీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రామచంద్రపురంలో జాబ్ మేళాకు విశేష స్పందన

**భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు**

**ఇంటర్వ్యూలో 225 మంది ఎంపిక**








రామచంద్రపురం, ఫిబ్రవరి 13(శ్రీచక్ర) దేశంలోని ప్రముఖ ఐటి కంపెనీలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని వి ఎస్ ఎం కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళాకు అత్యధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. దీంతో జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది.ఉదయం 9 గంటలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జాబ్ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా 23 ఎంఎన్ సి ఐటీ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పొందిన1300 మందికి బ్రాంచ్ ల వారిగా ఇంటర్వ్యూలు నిర్వహించి, 225 మందిని ఎంపిక చేశారు. ఈ మెగా జాబ్ మేళాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి సైతం నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో రికార్డు స్థాయిలో ప్రముఖ 23 ఐటీ కంపెనీలు పాల్గొని 225 మంది ఐటీ ఉద్యోగాలకు ఎంపిక కావటం హర్ష నీయం. అత్యధికంగా ఒక కంపెనీ 16 మందిని ఎంపిక చేసి రూ.8 నుంచి 12 లక్షల ప్యాకేజీ ఇచ్చిందన్నారు. మిగిలిన కంపెనీలు కూడా రూ.3 నుంచి 9 లక్షల ప్యాకేజీ అందిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో, ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూపుమాపాలనే తన కుమారుని ఆశయం మేరకు ఈ మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళాను నిర్వహించామన్నారు. ఎన్నో కష్టాలను అధిగమించి ఇంజనీరింగ్ పూర్తి చేసిన నిరుపేద కుటుంబాల అవస్థలు చూసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇవి కాకుండా మరో రెండు కంపెనీలతో ఒప్పందం జరిగిందని, అలాగే త్వరలో ఒక డ్రోన్ కంపెనీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. చదువుకున్న యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఐటీ రంగంలో ఉద్యోగం చేయాలనుకున్న వారికి ఇదొక సువర్ణ అవకాశంగా అభివర్ణించారు. తమ ఆహ్వానం మేరకు రామచంద్రపురం తరలివచ్చిన ఐటి దిగ్గజ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు, టెన్త్,ఇంటర్, డిగ్రీ జాబ్ మేళాలు నిర్వహించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కోవల్నెస్ డిజిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ పొన్నగంటి, వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు .

## కెప్టెన్ తేజస్వరూప్ కి అభినందనలు



రామచంద్రపురం, ఫిబ్రవరి 13(శ్రీచక్ర)ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు జట్టుకు కెప్టెన్గా వ్యవహరించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న తరుణంలో రామచంద్రపురం విద్యార్థి తేజస్వరూప్ ని కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పిఠాపురం హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన అండర్ 16 రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్బాల్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.దీంతో ఈ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన రామచంద్రపురం శ్రీ కృత్తి వెనీటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థి వి. తేజస్వరూప్ అత్యంత ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కారకుడయ్యాడు . దీంతో ఈ విద్యార్థిని ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ అరుణోదయ కుమార్ గ్రంథాలయాధికారి ఎన్ చక్రధరరావు, సీనియర్ అద్యాపకులు ఏ వీరన్న, క్లాస్ టీచర్స్ వై వి వి వి ప్రసాద్ ,ఏ అనుపమ, జి.రఘురాం, తదితరులు ఈసందర్భంగా అభినందించారు .



## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శరవేగంగా కోట మెయిన్ రోడ్డు పనులు



కోట ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) : కోట ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న ప్రధాన రహదారి పనులు ఎమెల్యే పాశం.సునీల్ కుమార్ చొరవతో వేగం పుంజుకున్నాయి.గత ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణ పనులు సరిగా చేపట్టకపోవడంతో అక్కడి స్థానిక ప్రజలే కాక,అటు వైపుగా రాకపోకలు సాగించే వాహనాదారులు,ప్రజలు నరకం చూశారు.అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి రోడ్లు,డ్రైన్లు,మంచినీటి సరఫరా పై దృష్టి పెట్టారు.ఇందులో భాగంగా కోట లో పనుల పై దృష్టి పెట్టి,అధికారులు, కాంట్రాక్టర్ లతో క్రమంగా సమావేశాలు నిర్వహించి,పనులలో వేగం పెంచి నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని సూచించారు.ఈ మేరకు గురువారం జరుగుతున్న పనులను తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ పర్యవేక్షించి పనులను దాదాపు పూర్తి చేయించే పరిస్థితికి తీసుకొని రావటం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



( . శ్రీశైలంలోక కల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాం గణం లోని త్రిఫల వృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలను నిర్వహిం చింది .ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడు తోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతా భిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి .లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు .శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగర ములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## చింతమనేని, అబ్బయ్య చౌదరిల మధ్య వివాదం

**వైసిపి నేతల అరాచకాలు మితిమీరాయన్న చింతమనేని**


ఏలూరు,ఫిబ్రవరి13(ఆర్ఎన్ఎ): దెందులూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. వట్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో వీరి మధ్య రాజుకున్న వివాదం నియోజకవర్గ స్థాయి దాటి రాష్ట్రస్థాయిలో పొలిటికల్ హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు పెను సంచలనం సృష్టిస్తోంది. కాగా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం సైతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అయితే ఈ వివాదంపై ఎమ్మెల్యే చింతమనేని మరోసారి స్పందించారు. దీంట్లో తమ తప్పేమీ లేదంటూ వైసీపీ నేత అబ్బయ్య చౌదరిపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..'కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికి సంచలనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాన్ని ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాను. చట్టం ప్రకారం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఉద్దేశపూర్వకంగా నియోజకవర్గంలో గొడవలు సృష్టించేందుకు అబ్బయ్య చౌదరి ప్రయత్నించారు.

# టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13,(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

# చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని

విజయవాడ, ఫిబ్రవరి 13(శ్రీచక్ర) , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ఇది కేవలం నలత వల్ల ఫోన్ లిఫ్ట్ చేయలేదా? లేక కలత చెందారా? అన్నది జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ తో మాట్లాడేందుకు నాదెండ్ల మనోహర్ చేత ప్రయత్నించినప్పటికీ అది కూడా సాధ్యపడలేదు. నాదెండ్ల మనోహర్ ఫోన్ కు కూడా ఆయన స్పందించలేదు. ఏదో తేడా కొట్టినట్లుందని, ఏపీ రాజకీయాల్లో ఏదో కాలిన కమురు వాసన వస్తుందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఏకబిగిన తమిళనాడు, కేరళలో పర్యటించడం అంటే మామూలు విషయం కాదు. అన్ని దేవాలయాలకు వెళ్లాలంటే కేవలం విమానాల నుంచి మాత్రమే కాకుండా కొన్ని కిలోమీటర్లు రహదారిపైన కూడా పర్యటించాల్సి ఉంది. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, ఆనంద్ సాయిలు మాత్రమే ఉన్నారు. మరొక వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కల్యాణ్ ప్రధాన కారణం. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కు మంచి ప్రయారిటీ ఇస్తున్నారు. అయితే కొన్ని విషయాల్లో పవన్ కు చికాకు తెప్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. షాడో సీఎంలుగా తయారయి కొన్ని ఫైళ్లను కొందరు నడిపించడాన్ని పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల మంత్రుల విషయంలో జోక్యం చేసుకోవడమే కాకుండా అధికారులు కూడా కొందరి మాటే వినడం, జనసేన నేతలను పట్టించుకోకపోవడం కూడా ఆయన కలత చెందడానికి కారణంగా తెలుస్తుంది. అందువల్లనే ఆయన జర్క్ ఇవ్వడానకే పవన్ కల్యాణ్ ఈ రకమైన వైఖరిని అవలంబిస్తున్నారా? లేక నిజంగానే సనాతన ధర్మయాత్రలో ఉన్నప్పుడు ఎవరితో మాట్లాడుకూడదని భావించారా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న వార్తలు మాత్రం జోరుగా వస్తున్నాయి.



# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...



గుంటూరు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర) ,మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్క లకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది.30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి ముమ్మందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

# బెజవాడ మెట్రో అడుగులు

విజయవాడ, ఫిబ్రవరి 13(శ్రీచక్ర) ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబందించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్-1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాఅల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది. 12.5 కిలో మీటర్లు ఉండే రెండో కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద స్టార్ట్ అయ్యి బందరు రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, కన్నూర్, పోరంకి మీదుగా విక్టోరియా మ్యూజియం, ఇందిరా గాంధీ స్టేడియం, కృష్ణానగర్, తదితర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తూ పెనమలూరు వరకు కొనసాగనుంది.ముందు ప్రభుత్వం నాలుగు కారిడార్ లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నా.. కారిడార్ల పైనే దృష్టి పెట్టింది. విజయవాడలోని పీఎన్ బీఎస్ లో రెండు కారిడార్లు అనుసంధానం అయ్యేలా చేసేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనల ప్రకారం అధికారులు భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్ సమావేశం...

విజయవాడ, ఫిబ్రవరి 13,(శ్రీచక్ర) జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇరవై మూడో తేదీన పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఇరవై నాలుగో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని పవన్ సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా జరిగే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్.. అనారోగ్యంతో ఇటీవలి కాలంలో అధికార కార్యక్రమాల్లో లేరు. ఆయన నాలుగు రోజుల పాటు పుణ్యక్షేత్రాల పర్యటనకు కేరళ, తమిళనాడు వెళ్లారు. అక్కడి పర్యటన పూర్తయిన తర్వాత స్పాండిలైటిస్ కు కేరళ వైద్యం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అక్కడి వైద్యం గురించి ఆరా తీశారు. ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ పంథా కాస్త భిన్నంగా మారుతోందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున చేరేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ కూటమిలో ఏకాభిప్రాయం రావడం లేదు. వైసీపీని బలహీనం చేసేందుకు నేతల్ని చేర్చుకున్నా.. వారిలో చాలా మంది కేసుల భయంతో వస్తారని.. కేసుల మాఫీ కోసం వస్తారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ల క్యాడర్ కూడా వైసీపీ హయాంలో హంగామా చేసిన వారిని చేర్చుకోవద్దని సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారు. చేరికల అంశంపైనా ఎమ్మెల్యేలు , ఎంపీలతో పవన్ మాట్లాడే అవకాశం ఉంది. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర కూడా అధికార పక్షమే పోషించాల్సి ఉంది. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే విషయంలో మాత్రం ఏమరుపాటుగా ఉండాల్సిన అవసరం లేదన్న సంకేతాలను పవన్ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం లేదు. అయినప్పటికీ సభను మూడు వారాలకుపైగా నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకుజగన్తో పాటు ఎమ్మెల్యేలు రాకపోతే.. కనీసం లీవ్ లెటర్ పంపక పోతే అనర్హతా వేటు వేసే అంశాన్ని స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ పరిశీలించే అవకాశం ఉంది. దీనిపై పార్టీ స్టాండ్ కూడా పవన్ అడిగి తెలుసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్యేల పనితీరుపైనా పవన్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, నిధుల సమస్యలు, కూటమి పార్టీలతో సమన్వయం వంటి అంశాలపై విపులంగా పార్టీ నేతలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

# మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్...

## జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

కాకినాడ, ఫిబ్రవరి 13, (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.వర్క కల్చర్‌లోకి మహిళలను భారీగా తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున వర్క్‌ఫ్ర హోమ్ కల్చర్ డెవలప్ చేయడానికి చర్యలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. కరోనా తర్వాత పని విధానంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. పనితనాన్ని సులభంగా తెలియజేసేందుకు అవసరైన సాంకేతికత కూడా అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. వర్క్ ఫ్రమ్‌హోంకు ప్రాధాన్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌లు వంటి భావనలు విస్తృతమవుతున్నాయని తెలిపారు. అవి వ్యాపారాలను, ఉద్యోగాలను సులభతరం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సౌలభ్యం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి పెద్ద ఎత్తున్న తమ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రిమోట్ వర్కింగ్, కో- వర్కింగ్ స్పేస్, ఎక్కడి నుంచి అయినా వర్క్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి కంపెనీలకు, ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు మంచి ఫలితాలు అందజేస్తాయని ఆయన తెలిపారు. మెరుగైన పని చేయడంతో పాటు వర్క్ లో మంచి ఔట్ పుట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.. కాబట్టి వర్క్ ఫ్ర హోమ్ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యం అత్యవసర సర్వీసులైన రెవెన్యూ పోలీసు, హాస్పిటల్, టీచర్లు విభాగాలు తప్పించి మిగిలిన విభాగాల్లో ఆఫీసుకు వచ్చే అవసరం ఉండదు. ఉద్యోగాలకు ఇంటి నుంచే పనికల్పించే యోచనలో ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసినట్టుతెలుస్తోంది.మహిళలు ఆఫీస్ లో ఉద్యోగం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో అలసిపోతున్నారు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయడానికి వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ కరెక్ట్ గా ఉంటుందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఉద్యోగుల పాలిట ఇది అర్థవంతమైన మార్పుకు ఇది శ్రీకారం చుట్టబోతుందని సీఎం తెలిపారు. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ఒక గేమ్ ఛేంజింగ్ పాలసీ అని చెప్పారు. ఏపీలో ప్రతి నగరం, పట్టణం, మండలంలో సాఫ్ట్ వేర్ ఆఫీసులు పెట్టడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం చేయడం ల్ల మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆ విరామమే నాకు కలిసొచ్చింది.. డ్రెస్సింగ్ రూమ్ మొత్తం జోష్‌లో ఉంది: శ్రేయస్ అయ్యర్

భారత జట్టుకు దూరంగా ఉండటమే తనకు కలిసొచ్చిందని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మధ్యలో దొరికిన విరామంలో తన టెక్నిక్‌పై ఫోకస్ పెట్టానని, ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నానని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మోకాలికి వాపు రావడంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో నెంబర్ 4 స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.తొలి వన్డేలో 59 పరుగులు చేసిన



అయ్యర్.. రెండో వన్డేలో 44 పరుగులు.. మూడో వన్డేలో 78 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తన బ్యాటింగ్‌పై మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ సందర్భంగా ప్రతీ బంతి కట్, పుల్ షాట్స్ ఆడకుండా.. స్ట్రైక్ రొటేట్ చేయడం ఎంత ముఖ్యమో తెలుసుకున్నానని చెప్పాడు. ముఖ్యంగా శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మల్చడం సంతృప్తినిచ్చిందని చెప్పాడు.'తొలి వన్డేలో వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత ధాటిగా ఆడి మూమెంటమ్ తీసుకురావాలనుకున్నాను. బంతిని క్లీన్‌గా హిట్ చేసే ప్రయత్నం చేశాను. నా బలాలను నమ్ముకొని పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాను. రెండో వన్డేలో మ్యాచ్‌ను ముగించాలనే ఆలోచనతో బ్యాటింగ్ చేశాను. చివరి మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతమైన ప్లాట్‌ఫామ్ సెట్ చేశారు. అది నాకు ఉపయోగపడింది. అయితే ఈ మ్యాచ్‌లో నేను సెంచరీ చేస్తే బాగుండేది.దేశవాళీ క్రికెట్ ఆడే సమయంలో దొరికిన విరామాన్ని నా టెక్నిక్‌ను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగించుకున్నాను. ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నాను. ఎప్పుడూ కట్స్, పుల్ షాట్స్ ఆడటం కాకుండా సింగిల్స్ తీయడం కూడా ముఖ్యమనే విషయాన్ని తెలుసుకున్నాను. శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మలుస్తుండటం నాకు సంతృప్తినిస్తోంది.డ్రెస్సింగ్ రూమ్ అంతా మంచి జోష్‌లో ఉంది. జట్టులో ప్రతీ ఆటగాడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌ను గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీకి ఈ ఉత్సాహాన్ని తీసుకెళ్లడం గొప్ప విషయం. ఈ మూడు వన్డేల్లో ప్రతీ ఆటగాడు ఎలా బాధ్యత తీసుకున్నారో చూడవచ్చు. కీలకమైన పరుగులు చేయడం.. వికెట్లు తీయడం చాలా ముఖ్యం. ఈ సిరీస్‌లో జట్టుగా మేం రాణించాం. టీమ్‌గా మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తాం. సిరీస్‌లో ఉత్తమ ఫీల్డర్‌గా అవార్డును నేను పొందుతానని ఆశిస్తున్నాను. ఈ సిరీస్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్ నాకే దక్కుతుందనే ఆశిస్తున్నాను.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

## నో పీఆర్ స్టంట్స్.. జిమ్మిక్స్! ప్యూర్ క్లాస్ బ్యాటర్ మా ఆర్‌సీబీ కెప్టెన్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నూతన సారథిగా యువ బ్యాటర్ రజత్ పటీదార్‌ను నియమించడంపై ఈ జట్టు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సరైనోడినే ఫ్రాంచైజీ కెప్టెన్‌గా ఎంపిక చేసిందని సోషల్ మీడియా వేదికగా అభిప్రాయపడుతున్నారు. ఆర్‌సీబీ నయా సారథి రజత్ పటీదార్‌కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీని రజత్ పటీదార్ నడిపిస్తాడని బుధవారం ఆ జట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే.విరాట్ కోహ్లీ అనంతరం సౌతాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఫాఫ్ డుప్లెసిస్ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. గత మూడు సీజన్లలో అతనే జట్టును నడిపించాడు. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌సీబీ.. ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. వేలంలోనూ తిరిగి కొనుగోలు చేసే ప్రయత్నం చేయలేదు. దాంతో కొత్త సారథిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఆర్‌సీబీకి ఏర్పడింది. అయితే జట్టులోని సీనియర్ ఆటగాళ్లను కాదని ఆర్‌సీబీ.. రజత్ పటీదార్‌ను ఎంపిక చేసింది.ఈ నిర్ణయాన్ని మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు ఆర్‌సీబీ అభిమానులు స్వాగతిస్తున్నారు. రజత్ పటీదార్ సారథ్యంలో ఆర్‌సీబీ మెరుగైన ప్రదర్శన చేస్తుందని ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే ఆర్‌సీబీని నడిపించే సామర్థ్యం రజత్ పటీదార్‌కు ఉందని విరాట్ కోహ్లీ అభిప్రాయపడ్డాడు. అతనికి తాము అండగా ఉంటామని, అభిమానులు కూడా మద్దతు ఇవ్వాలని కోరాడు. మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ సైతం రజత్ పటీదార్‌కు అభినందనలు తెలియజేశాడు. ఆర్‌సీబీ వంటి జట్టుకు సారథ్యం వహించే అవకాశం దక్కడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డాడు.అభిమానులు సైతం రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయడాన్ని స్వాగతిస్తూ సోషల్ మీడియా వేదికగా వేల పోస్ట్‌లు పెడుతున్నారు. 'నో పీఆర్, నో జిమ్మిక్స్.. ప్యూర్ క్లాస్ బ్యాటర్ మా ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్'అని కొనియాడుతున్నారు. ఎలాంటి



ఇబ్బందులు లేకుండా కెప్టెన్‌ను మార్చడం ఎలానో మార్చాలో ఆర్‌సీబీని చూసి నేర్చుకోవాలని ఇతర ఫ్రాంచైజీలకు హితవు పలుకుతున్నారు.ఐపీఎల్ 2021 సీజన్‌లో ఆర్‌సీబీలోకి వచ్చిన రజత్ పాటిదార్ 4 మ్యాచ్‌ల్లో 71 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ పేలవ ప్రదర్శనతో తర్వాతి ఐపీఎల్ 2022 సీజన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిల్చాడు. ఐపీఎల్ 2022 సీజన్‌లో గాయపడిన ఓ ఆటగాడికి రిప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా ఆర్‌సీబీలోకి వచ్చి రజత్ పటీదార్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ప్లే ఆఫ్స్‌లో సెంచరీ బాది ఈ ఘనత సాధించిన తొలి అనామక ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు.గాయంతో ఐపీఎల్ 2023 సీజన్ ఆడని రజత్ పటీదార్.. ఐపీఎల్ 2024 సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో ఐదు హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు ఆడి 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్‌కు సారథిగా వ్యవహరిస్తున్న రజత్ పటీదార్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 10 మ్యాచ్‌ల్లో 428 పరుగులు చేశాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. ధోనీ రికార్డ్ బద్దలు!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత సారథిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డ్‌ను అధిగమించాడు.ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఇప్పటి వరకు నాలుగు ద్వైపాక్షిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌తో పాటు ఇంగ్లండ్‌పై సిరీస్‌లను రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది.గతంలో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీల నాయకత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్ స్వీప్ చేసింది. అంతేకాకుండా 4 వేర్వేరు దేశాలపై క్లీన్ స్వీప్ చేసిన తొలి కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో 14 ఏళ్లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. భారత్ తర్వాత న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీసాడు. రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన రోహిత్ శర్మ(1).. ఈ మ్యాచ్‌లో మాత్రం రెండో బంతికే ఔటయ్యాడు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.



## ఆర్‌సిబి జట్టు కొత్త కెప్టెన్ అతడే



హైదరాబాద్: ఈ సీజన్ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ గా రజత్ పాటిదార్ ను యాజమాన్యం ప్రకటించింది. 2021 నుంచి ఆర్ సిబి జట్టుకు రజత్ ఆడుతున్నారు. 27 మ్యాచ్‌ల్లో 799 పరుగులు చేశారు. వేలానికి ముందు 11 కోట్లకు రజత్ ను ఆర్ సిబి రిటెయిన్ చేసుకుంది. 2022, 2024వ సంవత్సరంలో ఆర్ సిబి జట్టుకు కెప్టెన్ గా డూప్లిసెస్ వ్యవహరించారు. గతంలో ఆర్ సిబి జట్టుకు కెప్టెన్ గా విరాట్ కోహ్లీ 2011 నుంచి 2021, 2023 వరకు సేవలందించారు. ఆర్ సిబి జట్టుకు రాహుల్ ద్రావిడ్(2008), పీటర్సన్(2009), అనిల్ కుంబ్లే(2009-2010), వేటోరి(2011-2012), షేన్ వాట్సన్(2017)లు కెప్టెన్లుగా ఉన్నారు.


## ఛాంపియన్స్ ట్రోఫీలో ప్లాన్స్ అమలు చేస్తాం? కానీ చెప్పలేం: రోహిత్



హైదరాబాద్: ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం చాలా ఆనందంగా ఉందని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపారు. ఇప్పుడు సిరీస్‌లో విజయం సాధించినప్పటికి కొన్ని విషయాల్లో మెరుగు పడాలన్నారు. జట్టులో ప్రతి ఒక్కరూ నిలకడమైన ప్రదర్శన చేస్తున్నారన్నారు. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించామని పేర్కొన్నారు. యువ క్రికెటర్లు తమ బాధ్యతలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారని కొనియాడారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముందు ఆటగాళ్లు ఫామ్‌లోకి రావడం కలిసి వచ్చిందని రోహిత్ సంతోషం వ్యక్తం చేశారు. గత వన్డే ప్రపంచ కప్‌లో ఆడిన మాదిరిగానే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడుతామని స్పష్టం చేశారు. ఛాంపియన్ ట్రోఫీలో అమలు చేయబోయే ప్లాన్ ఇక్కడి చెప్పలేమన్నారు. కొన్ని సార్లు మనం అనుకున్నా ఫలితాలు రాకపోవడంతో వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకుంటున్నామని రోహిత్ తెలియజేశారు. ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్ ను 3-0తో టీమిండియా కైవసం చేసుకుంది. అలాగే టి20 సిరీస్ ను కూడా టీమిండియానే దక్కించుకుంది.

## అందుకే జస్‌ప్రీత్ బుమ్రాను తప్పించాం: గౌతమ్ గంభీర్

భవిష్యత్తులో కీలక మ్యాచ్‌లు ఆడాల్సి ఉండటంతోనే టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి దూరంగా ఉంచామని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. బుమ్రా వంటి పేసర్ జట్టులో ఉండాలని ఎవరైనా కోరుకుంటారని, అతను వరల్డ్ క్లాస్ బౌలర్ అని కొనియాడాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3-0తో క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే.వెన్ను గాయంతో బాధపడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అతని గాయానికి సంబంధించిన స్కానింగ్ రిపోర్ట్స్ సరిగ్గానే ఉన్నా.. పూర్తిస్థాయిలో బౌలింగ్ చేసే ఫిట్‌నెస్ సాధించలేదని టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. రిస్క్ చేయడం ఇష్టం లేకనే బుమ్రా లేకుండా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి రెడీ అవుతోంది.ఇంగ్లండ్‌తో సిరీస్ ముగిసిన అనంతరం గౌతమ్ గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమవ్వడంపై స్పందించాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను జట్టులో ఉండాలని ఎవరైనా కోరుకుంటారు. కానీ, అన్ని మన చేతుల్లో ఉండవు. భవిష్యత్తులో బుమ్రా కీలక మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందుకే అతనికి ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అంతకుమించి ఇతర విషయాలను వెల్లడించలేను.అయితే బుమ్రా గైర్హాజరీ యువ పేసర్లకు మంచి అవకాశం. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాణిస్తారని ఆశిస్తున్నా. దేశం కోసం



ఆడుతున్నప్పుడు ఎవరైనా తమ వంత బాధ్యత తీసుకోవాలి. ఐసీసీ టోర్నీల్లో ఆడే అవకాశం అంత సులువుగా రాదు. ఇంగ్లండ్‌పై హర్షిత్ రాణా మెరుగైన ప్రదర్శన చేశాడు. కీలకమైన వికెట్లు తీసాడు. మహమ్మద్ షమీ వంటి సీనియర్ పేసర్ జట్టులో ఉండటం కలిసొచ్చే అంశం. అతను కుర్రాళ్లకు మార్గనిర్దేశం చేస్తాడు. ఇది జట్టుకు అదనపు ప్రయోజనం.ప్రస్తుతం కేఎల్ రాహుల్ మా ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్. రిషభ్ పంత్‌కు ఏ క్షణంలోనైనా అవకాశం రావచ్చు. రాహుల్ అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే, ఇద్దర్నీ ఆడించలేని పరిస్థితి. ఐదో స్థానంలోనే రాహుల్‌ను ఆడిస్తారా? అంటే కచ్చితంగా చెప్పలేను. పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బ్యాటర్ల సగటు, రికార్డ్స్‌లను పరిశీలించలేం.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.బుమ్రా ఔట్.. సిరాజ్ ఇన్! ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే భారత ఫైనల్ టీమ్ ఇదే!"బుమ్రా ఔట్.. సిరాజ్ ఇన్! ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే భారత ఫైనల్ టీమ్ ఇదే!"ఫిబ్రవరి 19న పాకిస్థాన్ వేదికగా హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుంది. భారత మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.

# రెండు వారాలు చక్కెర తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చక్కెర మన జీవితంలో ఒక భాగమైంది. దీనిని తీసుకోవడం అనేది మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా స్వీట్స్ అంటే ఇష్టం ఉండని వారు ఉండరు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. సంతోషంగా ఉల్లాసంగా ఉండటానికి సహాయపడుతుంది. కానీ చక్కెరను ఎక్కువగా తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. దంతాలు పుచ్చిపోవడం, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. గుండె జబ్బులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కనుక దీనిని వీలైనంతవరకు తక్కువ మోతాదులో తీసుకోవడం ఉత్తమం. చక్కెరను పూర్తిగా రెండు వారాల పాటు తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. చక్కెర తీసుకోవడం నిలిపివేస్తే: చక్కెరను నిలిపివేసినప్పుడు, మీ శరీరం ప్రతిస్పందించడం ప్రారంభిస్తుంది. మీరు అలసట, తలనొప్పి లేదా చిరాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. చక్కెర కోసం మీ శరీరం ఆరాటపడుతుంది. ఈ లక్షణాలు సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతాయి. మొదటివారంలో చక్కెరను తొలగించడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మీరు బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరను తగ్గించడం వల్ల మీరు కేలరీలను తగ్గించుకోవచ్చు. మీ చర్మం మెరుగుపడుతుంది. చక్కెర వాపును కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? రెండు వారాల తరువాత: చక్కెర కోసం కోరికలు తగ్గుతాయి. ఇది చక్కెరను నివారించడం సులభం అవుతుంది. మానసిక స్థితిలో మెరుగుదల కన్పిస్తుంది. చక్కెర మానసిక కల్లోలం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర పేగులో చెడు బ్యాక్టీరియాను పెంచుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!" చక్కెరను తగ్గించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా సహజమైన ఆహారాలను ఎంచుకోవడం మంచిది.. చక్కెర పానీయాలకు బదులుగా నీరు లేదా టీ త్రాగండి. స్వీట్లు , డెజర్ట్‌లను పరిమితం చేయండి. చక్కెరను తగ్గించడం వల్ల మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మార్పులను మీ జీవితంలో చేర్చడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు మరియు ఎక్కువ కాలం జీవించవచ్చు.


# నల్ల రంగు టమోటా తింటున్నారా..? అయితే జరిగేది ఇదే..!

టమోటాలు సాధారణంగా ఎరుపు రంగులోనే అందరూ చూసి ఉంటారు. కానీ నల్ల టమోటాలు కూడా ఉంటాయానేది అతి తక్కువ మందికి తెలుసు. అయితే ఎరుపు రంగు టవెూటాలు కన్నా నల్ల రంగు టావెూటాల్లోనే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. మరి నల్ల రంగు టవెూటాల్లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను ఏంటో తెలుసుకుందాం.నల్ల టవెూటాలు కూడా తియ్యగా, పుల్లగా మరియు జ్యుసిగా ఉంటాయి, నల్ల టమోటాలు సాధారణంగా ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటాయి, దాదాపు నల్లగా కనిపిస్తాయి. నల్ల టమోటాలు సాధారణంగా తీపి మరియు పుల్లని రుచిని కలిగి ఉంటాయి. వాటిలో కొద్దిగా పొగ రుచి కూడా ఉంటుంది.నల్ల టమోటాలు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి, మరియు వాటిలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది. నల్ల టవెూటాలను సలాడ్లు, సాస్‌లు మరియు ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. వాటిని కాల్చి లేదా



వేయించి కూడా తినవచ్చు.నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్ సి, పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది, ఇది క్యాన్సర్ మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? నల్ల టమోటాల యొక్క కొన్ని ప్రయోజనాలు: నల్ల టమోటాలలో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.నల్ల టవెూటాలలో ఆంథోసియానిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.నల్ల టమోటాలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. నల్ల టమోటాలు సాధారణ టమోటాల కంటే కొంచెం తీపిగా మరియు రుచిగా ఉంటాయి. నల్ల టమోటాలను ఎలా ఉపయోగించాలి: నల్ల టవెూటాలను సలాడ్లలో ఉపయోగించడం వల్ల వాటి రుచి మరియు పోషక విలువ పెరుగుతుంది.నల్ల టమోటాలను కూరలు, సాస్‌లు మరియు సూప్‌లలో ఉపయోగించవచ్చు.నల్ల టమోటాలను చిన్న ముక్కలుగా చేసి స్నాక్స్‌గా తినవచ్చు. నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వాటిని వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. మీరు వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.


# ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం మనలో ఫ్యాటీ లివర్ సమస్యను పెంచుతుంది. కాలేయంపై కొవ్వు అధికంగా పేరుకుపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ప్రస్తుతం సమాజంలో చాలామంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అసలు ఈ ఫ్యాటీ లివర్ సమస్య ఎలా వస్తుంది దీని లక్షణాలు ఏమిటి అనేది తెలుసుకుందాం. ఈ కారణాలతో ఫ్యాటీలివర్ సమస్య సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడంతో, అధిక బరువు, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, డయాబెటిస్ మెల్లిటస్, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో అధిక స్థాయి కొవ్వులు, మెటబాలిక్ సింద్రోమ్ కారణంగా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిన వారికి కొన్ని లక్షణాలు కచ్చితంగా కనిపిస్తాయి. థియేటర్‌లో ఎక్కువ రోజులు ఆడి ప్రపంచ రికార్డు నెలకొల్పిన తెలుగు సినిమా ఈ లక్షణాలతో ఫ్యాటీ లివర్ సమస్య ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. రక్తంలో బిలురూబిన్ పెరిగి చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో కనిపించడం ప్రారంభమవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. చర్మంపై దురద సమస్య కనిపిస్తుంది. విపరీతంగా బరువు పెరుగుతారు. ఫ్యాటీ లివర్ వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువుతో పాటు ఈ లక్షణాలు దీనివల్ల బరువు పెరిగే సమస్య ఎక్కువవుతుంది. దీని కారణంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి నిద్రలేమి ఒక సహజ లక్షణంగా ఉంటుంది. ప్రతిరోజు రాత్రి సరిగా నిద్ర పోలేక వారు ఇబ్బంది పడతారు. రోజంతా అలసటగాను, బద్ధకంగానూ ఉంటారు. నోటీసులు 5 ప్రారంభ దశలో జీవనశైలిలో కొన్ని మార్పులతో ఫ్యాటీ లివర్ కు చెక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి పీరియడ్స్ క్రమ రహితంగా ఉంటాయి. నెలసరి సరిగ్గా రాక మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఎవరికైతే ఈ లక్షణాలు ఉంటాయో వారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నట్లుగా గుర్తించాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో ఉన్నట్లయితే, వారి లిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు.


# బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!

ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరం కోరుకుంటాం. ఇక ప్రస్తుతం సమాజంలో ఆరోగ్యం నిజంగానే మహాభాగ్యంగా మారిపోయింది. ప్రతి ఇంట్లోనూ అనారోగ్యంతో బాధపడుతున్నవాళ్ళు ఎక్కువైపోయారు. ముఖ్యంగా ఊబకాయం సమస్య మనుషులను రోగాలపాలు చేస్తుంది. విపరీతంగా బరువు పెరిగి, ఫలితంగా అనేక రోగాలు వస్తున్న పరిస్థితి ఉంది. అయితే అటువంటివారు బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఏం చేయాలి? ఏ పనులతో మనం బరువు తగ్గడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి చెయ్యండి ఇక బరువు తగ్గాలనుకుంటున్న వారు ఉదయం చేసే దినచర్య బరువు తగ్గడానికి ఒక గొప్ప మార్గంగా చెప్పవచ్చు. ఎవరైతే బరువు తగ్గాలని గట్టి ప్రయత్నం చేస్తారో అటువంటి వారు ముఖ్యంగా తెల్లవారుజామున 5 పనులు చేయాలి. ఈ ఐదు పనులను క్రమ పద్ధతిలో ప్రతిరోజు చేస్తే ఖచ్చితంగా బరువు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. ప్రతి ఒక్కరూ సమయానికి నిద్రలేవాలి. బరువు తగ్గాలనుకునేవారు నిర్దిష్ట నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలి. మార్చిలో శుక్రుడి అరుదైన కదలికలు.. ఈ రాశులు మట్టి పట్టుకున్నా వజ్రం అవుతుంది ఉదయం నిద్ర లేచాక ఇవి చెయ్యండి సూర్యోదయం కాకముందే నిద్రలేచి ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి. ప్రతిరోజు ఒకే సమయంలో నిద్ర లేవడం బరువు నిర్వహణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునేవారు ఉదయం నిద్ర లేచిన తర్వాత గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లను తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. జీవక్రియలు వేగవంతంగా మారి అవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఉదయం ఈ పనులతో బరువుకు చెక్ బరువు తగ్గాలి అని భావించేవారు ఉదయం అల్పాహారాన్ని అస్సలు మర్చిపోకూడదు. ఆరోగ్యవంతమైన అల్పాహారాన్ని తీసుకోవాలి ఇక అల్పాహారాన్ని కూడా మితంగా తీసుకోవాలి. ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారాన్ని అల్పాహారంగా చేసుకుంటే మంచిది. బరువు తగ్గాలని భావించేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఉదయం దినచర్యలో వ్యాయామాన్ని ఒక భాగం చేసుకోవాలి. జాగింగ్, యోగ, బ్రిస్క్ వాకింగ్ వంటివి చెయ్యాలి. ఉదయాన్నే వ్యాయామం చేయడం బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇవి చెయ్యండి.. ఈజీగా బరువు తగ్గుతారు అంతేకాదు ప్రశాంతతను అలవాటు చేసుకోవడానికి మెడిటేషన్ చేయాలి. బరువు తగ్గడంలో మెడిటేషన్ కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. చాలామంది ఒత్తిడితో బరువు పెరుగుతారు. అందుకే ఒత్తిడిని తగ్గించి బరువును నియంత్రించడానికి మానసికంగా ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా అవసరం. ధ్యానం ఒత్తిడి స్థాయిలను తగ్గించి హార్మోన్లను సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ప్రతిరోజు ఉదయం ఎవరైతే ఈ పనులు నిర్దిష్ట సమయంలో చేస్తారో వారు కచ్చితంగా బరువు తగ్గుతారు.



# లొట్టలేసుకుని ఆల్చిప్పలు తింటున్నారా? అసలు విషయం తెలిస్తే మాత్రం ఆగలేరు!

సీ ఫుడ్స్ అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేవి చేపలు, రొయ్యలు, పీతలు, ఎండ్రకాయలు. కానీ విదేశాల్లో మాత్రం ఎక్కువగా ఆల్చిప్పలను తినడం ఫ్యాషన్. వీటిని సూప్ రూపంలో కూడా తీసుకుంటారు. జపాన్, అమెరికా దేశాల్లో ఎక్కువగా తింటుంటారు. అయితే మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఆల్చిప్పలను తెగ తింటున్నారు. వీటిని తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్చిప్పల యొక్క ప్రయోజనాలు ఆల్చిప్పలు అనేక రకాల పోషక పదార్థాలకు మంచి మూలం. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, జింక్ మరియు ఐరన్ వంటివి ఉన్నాయి. దీనిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది, ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు అవసరం. ఈ ఆల్చిప్పలలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి, మెదడు పనితీరుకు మంచివి. దీనిలో ఉండే విటమిన్ బి12 నాడీ వ్యవస్థకు , ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. వీటిని తీసుకోవడ వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంపొందిస్తుంది. గాయాలు మానడానికి తోడ్పడుతుంది. దీనిలోని ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఆల్చిప్పలు యొక్క నష్టాలు కొన్ని రకాల ఆల్చిప్పలలో పక్షవాతపు షెల్ఫిష్ పాయిజనింగ‌మరియు డయాస్ఫోరిక్ షెల్ఫిష్ పాయిజనింగ్ వంటి టాక్సిన్స్ ఉండవచ్చు. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు మరియు నరాల సమస్యలకు కారణమవుతాయి. కొన్ని రకాల టాక్సిన్స్ , బ్యాక్టీరియా ఉండవచ్చు, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. అలర్జీలు కూడా చాలా సాధారణం. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు , నరాల సమస్యలకు కారణమవుతాయి. ఆల్చిప్పలలో సాల్మొనెల్లా ఇ. కోలై వంటి బ్యాక్టీరియా ఉండవచ్చు. ఈ బ్యాక్టీరియా ఆహార విషానికి కారణమవుతాయి. ఆల్చిప్పలు అంటే అలర్జీ ఉన్నవారికి దురద, దద్దుర్లు, వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతాయి."మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" ఆల్చిప్పలను ఎలా తీసుకోవాలి ఆల్చిప్పలను తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం . తాజాగా ఉన్న ఆల్చిప్పలను మాత్రమే కొనండి. వీటిని బాగా ఉడికించడం వల్ల టాక్సిన్స్ , బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అలర్జీ ఉన్నవారు ఆల్చిప్పలను తీసుకోకూడదు. ఆల్చిప్పలు రుచికరమైనది , పోషకమైనది, కానీ దానిని తీసుకోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కనుక వీటిని తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. మీకు ఆల్చిప్పల గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి..




# బుక్ మై షోలో తల మూవీ టికెట్ ను కొన్న కింగ్ నాగార్జున..

## టీమ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పిన నాగార్జున





దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా'తల'. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ,ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. తల సినిమా ఈ 14న విడుదల కాబోతోంది. ఇప్పటికే తలపై భారీ అంచనాలున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ చూసిన వాళ్లంతా ప్రామిసింగ్ గా ఉందని మెచ్చుకుంటున్నారు. ఇక తాజాగా కింగ్ నాగార్జున బుక్ మై షోలో ఈ మూవీ ఫస్ట్ టికెట్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర ట్రైలర్ ను చూసి చాలా మెచ్చుకున్నారు. రాగిన్ రాజ్ పెద్ద హీరో అవుతాడని ఆశీర్వదించారు. అమ్మ రాజశేఖర్ డైరెక్షన్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉందని కితాబునిచ్చారు. అమ్మ రాజశేఖర్ తో తన మొదటి పరిచయాన్ని గుర్తు చేసుకుని ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధించాలని ఆకాక్షిస్తూ.. నిర్మాత శ్రీనివాస్ గౌడ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. బుక్ మై షోలో నాగార్జున తల మూవీ ఫస్ట్ టికెట్ ను కొనడం ఈ సినిమా సాధించబోతోన్న పెద్ద విజయానికి చిహ్నం అని దర్శకుడు అమ్మ రాజశేఖర్ ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. దర్శకుడు: అమ్మ రాజశేఖర్నిర్మాత : శ్రీనివాస గౌడ్బ్యానర్: దీపా ఆర్ట్సనటీనటులు: అమ్మ రాగిన్ రాజ్, అంకిత నస్కర్, రోహిత్, ఎస్తేర్ నోరోన్హ, ముక్కు అవినాశ్, సత్యం రాజేశ్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ, శ్రవణ్రైటర్స్: అమ్మ రాజశేఖర్డీఓపీ: శ్యామ్ కె నాయుడుసాంగ్: థమన్ ఎస్ఎస్మ్యూజిక్ డైరెక్టర్: ధర్మ తేజ, అస్లాం కేఈబీజీఎం: అస్లాం కేఈడైలాగ్స్: అమ్మ రాజశేఖర్ అండ్ టీంఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాధ రాజశేఖర్ఆర్ట్ డైరెక్టర్: రామకృష్ణడ్యాన్స్ కొరియోగ్రాఫర్స్: అమ్మ రాజశేఖర్లిరిసిస్ట్స్: ధర్మతేజఎడిటర్ : శివ సామిపీఆర్వో: మధు వీఆర్డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం



# చీరలో చూసి ఇంట్లో వాళ్లు వెక్కిరించేవాళ్లు



టాలీవుడ్ లో టాలెంటెడ్ హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. తను హీరోగా నటించిన లైలా సినిమా మరో రెండ్రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన విశ్వక్, లైలా గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఆర్టిస్ట్ గా ప్రతీ నటుడికీ కొన్ని పాత్రలు చేయాలనుంటుందని, ఆడియన్స్ కొత్త కథలను, కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తున్నారని, దానికి తోడు ఈ జానర్ లో సినిమా వచ్చి 20 ఏళ్లు దాటిపోతుందని ఈ జనరేషన్ లో ఓ హీరో లేడీ గెటప్ వేయడం జరగలేదని, ఆ లోటును తీర్చడానికే లైలా సినిమా చేశానని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లోకి మారడానికి రోజూ రెండున్నర గంటల టైమ్ పట్టేదని, తన టీమ్ నుంచి మేకప్ ఆర్టిస్ట్ వరకు ఎవరూ ఈ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని, అందుకే లైలా పాత్ర చాలా నేచురల్ గా వచ్చిందని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లో చీర కట్టుకుని, హై హీల్స్ వేసుకుని యాక్షన్ సీన్స్ చేయడం చాలా కష్టమనిపించిందని విశ్వక్ చెప్పాడు. సినిమాలో లైలా పాత్ర ఎక్కువ హైలైట్ అయినప్పటికీ రెండో క్యారెక్టర్ అయిన సోనూ మోడల్ అందరినీ ఎంటర్టైన్ చేస్తుందని, ఫస్టాఫ్ లో సోనూ మోడల్ లైఫ్ స్టైల్ ను చాలా మంది ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. లైలా గెటప్ ను తన ఇంట్లో వాళ్లు చూసి తెగ నవ్వుతూ వెక్కిరించే వాళ్లని, తన అత్త, అమ్మ చీరలు మ్యాచింగ్ చీరలు కట్టుకుని వచ్చి మరీ ఏడిపించేవారని విశ్వక్ అన్నాడు. చరణ్ గురించి క్రైఫ్ తాను ఏ కథ వినేటప్పుడైనా సీరియస్ మోడ్ లో వింటానని, కానీ ఈ కథ విన్నంతసేపూ నవ్వుకుంటూనే ఉన్నానని చెప్పిన విశ్వక్, ఆ ఎంటర్టైన్మెంట్ ను ఆడియన్స్ కు కూడా అందించాలనే ఈ కథను ఓకే చేసినట్టు తెలిపాడు. లైలా పాత్ర తన కెరీర్లోనే గుర్తుండిపోయే సినిమా అవుతుందని విశ్వక్ ఈ సందర్భంగా చెప్పాడు. లైలా గెటప్ మళ్లీ వెయ్యాలనిపిస్తుందని, సినిమాలో సీక్వెల్ కు సంబంధించిన మంచి క్లిప్ హ్యాంగ్ర్ సీన్ ఉందని, సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తే సెకండ్ వీక్ లో దాన్ని యాడ్ చేస్తామని చెప్పాడు విశ్వక్. లైలా క్యారెక్టర్ ను తాను చేయగలనని నిర్మాత సాహు ఎంతో నమ్మాడని, బడ్జెట్ గురించి ఏ విషయంలో రాజీ పడకుండా ఖర్చు పెట్టాడని, ఫ్యూచర్ లో కూడా తమ జర్నీ ఇలాగే కొనసాగుతుందని విశ్వక్ చెప్పాడు





# హ్యాపీ హగ్ డే 2025.. కౌగిలింతకు అర్థం చెప్పిన స్టార్ కపుల్స్

ఒక సాధారణ కౌగిలింత.. ఓదార్పునిచ్చే ఆప్యాయత, ప్రేమను చూపించడానికి వాలెంటైన్స్ వీక్‌లో కీలకం. ప్రేమ, సంరక్షణ, మద్దతు, భద్రత లాంటి భావాలు నిశ్శబ్దంగా కౌగిలింతల ద్వారా భాగస్వాముల్లో ఒకరినుంచి ఒకరికి అందుతాయి. ఈ రోజు ప్రేమ, సానుకూలతను అందరిలోకి ప్రసరింపజేయాలి. ముఖ్యంగా ప్రేమికులు తమ భాగస్వామికి శృంగారభరితమైన కౌగిలింత ఇవ్వొచ్చు. కుటుంబ సభ్యునికి దార్పునిచ్చే కౌగిలింత.. స్నేహితుడికి వామ్ హగ్ ను ఇచ్చే రోజు ఇది. ఫిబ్రవరి 12- హగ్ డే ప్రత్యేకత ఏమిటీ? అంటే...దీనికి సమాధానం ఇది. అనేది భావోద్వేగానికి సంబంధించిన చర్య. ఒక అధ్యయనాల ప్రకారం.. హగ్ చేసుకోవడం వల్ల ఆక్సిటోసిన్ విడుదల అవుతుంది. దీనిని లవ్ హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది.. రక్తపోటును తగ్గిస్తుంది.. ఒకరికోసం ఒకరు అనే భావన వెయ్యి ఏనుగుల బలాన్ని అందిస్తుంది. ఒక సాధారణ హగ్ ఒకరి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒంటరితనాన్ని తొలగిస్తుంది. సంబంధాలను బలపరుస్తుంది. 2025 హగ్ డే నాడు సెలబ్రిటీ కపుల్స్ హగ్ చర్చగా మారింది. రణబీర్ కపూర్ - ఆలియా భట్ జంట తమ కుమార్తె రాహా కపూర్ తో కలిసి ఇదిగో ఇలా ఒక చెట్టుకు హగ్ ఇచ్చిన ఈ ఫోటోగ్రాఫ్ చూడగానే, 'హగ్ డే' ప్రత్యేకత ఏమిటో అర్థం చేసుకోవచ్చు. నిజంగా ఇది అరుదైన ఆప్యాయతతో కూడుకున్న స్పర్శ. "మీ జాబితాలోని రెండవ వ్యక్తితో షేర్ చేసుకోండి -అందరికీ హ్యాపీ హగ్ డే!" అంటూ ఆ కుటుంబం విషెస్ తెలిపింది. విక్కీ కౌశల్- కత్రిన కైఫ్, సిద్ధార్థ్ మల్హోత్రా- కియరా అద్వాణీ, రణవీర్ సింగ్ - దీపిక పదుకొనే జంటలు ఇలా వెచ్చని కౌగిలింతతో హగ్ డే -2025 కి ప్రత్యేకతను ఆపాదించారు. ఒక వెచ్చని కౌగిలి చాలా ప్రశాంత తను, హాయిని ఇస్తుందని ఈ జంటలు చెప్పకనే చెబుతున్నారు. ఘాఢమైన రొమాన్స్ లో కౌగిలి పాత్రను కూడా వారి నులివెచ్చని రివీల్ చేస్తోంది.



# యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా!



'తండేల్' విజయంతో అక్కినేని ఫ్యామిలీ ఎంతో సంతోషంగా ఉంది. నాగచైతన్య కెరీర్లో ఇలాంటి సోలో సక్సెస్ ఒక్కటి కావాలని ఎంతో కాలం నుంచి అక్కినేని ఫ్యామిలీ, అభిమానులు ఆశిస్తున్నారు. ఆ దాహం 'తండేల్' తీర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే సినిమా 75కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇంకొన్నిరోజుల్లో 100 కోట్ల క్లబ్లో చేరిపోతుంది. దీంతో అక్కినేని కాంపౌండ్ లో తొలి సెంచరీ నమోదవుతుంది. అందుకే నాగార్జున సైతం ఎంతో సంతోషంగా ఉన్నారు. .నాగార్జున ఇంకా ఆ రికార్డు సాధించకపోయినా పెద్ద కుమారుడు సాధిస్తున్నాడు అన్న సంతోషం కింగ్ మాటల్లో కనిపిస్తుంది. ఈ విషయంలో అటు దగ్గుబాటి ఫ్యామిలీ కూడా అంతే సంతోషంగా ఉంది. రామానాయుడు మనవడిగా, వెంకటేష్, సురేష్ బాబు మేనల్లుడిగా చైతన్య సక్సెస్ విషయంలో వాళ్లు ఎంతో సంతోషంగా ఉన్నారు. అక్కినేని అభిమానుల ఆనందానికైతే అవదుల్లేవ్. అయితే ఇలాంటి భారీ విజయం నేపథ్యంలో నాగచైతన్య మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. తదుపరి ఏ డైరెక్టర్ తో పనిచేసినా ఎలాంటి కథలో నటించినా అది పాన్ ఇండియాలో సంచలనం అయ్యేలా ఉండాలి. ఎందుకంటే? తండేల్ తో చైతన్య పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టాడు. ఆ సక్సెస్ ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేయాలి. ఇదంత సులభం కాదు. స్టోరీల విషయంలో చాలా సెలక్టివ్ గా ఉండాలి. డైరెక్టర్ల విషయంలో మరింత మెరుగ్గా ఉండాలి. ప్రతిభావంతుల్ని వెతికి పట్టుకోవాలి. అప్పుడే చైతన్య పాన్ ఇండియాలో తన మార్కెట్ ని కాపాడుకోగలడు. వైఫల్యాలు ఎదురైతే పరిస్థితి ఎలా ఉంటుందన్నది నాగచైతన్య ఇప్పటికే చాలా అనుభవం ఉంది. ఇప్పటికే చైతన్యతో మరో సినిమా చేస్తానని చందు మొండేటి ప్రకటించాడు. ఏఎన్నార్ నటించిన 'తెనాలి రామకృష్ణ' చిత్రాన్ని ఇప్పటి జనరేషన్ కి తగ్గట్టు తీస్తానంటున్నాడు. ఐడియా బాగానే ఉంది. కానీ ఎగ్జిక్యూషన్ అన్నది అంతే ఇంపార్టెంట్.

# 'అక్కినేని' వేదన అర్థమైందా?

అక్కినేని నాగార్జున స్టేజ్ మీద ఉంటే అస్సలు నాటకీయత ఉండదు. ఆయన ఎమోషనల్ అవ్వడం అరుదు. చాలా జాలీగా కనిపిస్తారు. సరదాగా మాట్లాడుతుంటారు. కానీ నిన్నటి 'తండేల్' ప్రి రిలీజ్ ఈవెంట్లో మాత్రం నాగ్‌లోని ఎమోషనల్ కోణం బయటికి వచ్చింది. మరీ కన్నీళ్లు పెట్టేసుకుని నాటకీయంగా ఏమీ ప్రవర్తించలేదు కానీ.. ఆయన కొంత కాలంగా ఎంత బాధను అనుభవించారు, ఇప్పుడెంత సంతోషంగా ఉన్నారు అన్నది మాత్రం తన ప్రసంగంలో బయటపడిపోయింది. 'తండేల్' ఫలితం చైతూ కంటే నాగార్జునకు అమితానందాన్నిచ్చిన విషయం స్పష్టంగా అర్థమైపోయింది. దర్శకుడు చందూ మొండేటికి.. నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు గురించి మాట్లాడిన తీరులో నాగ్ కృతజ్ఞతాభావం కొట్టొచ్చినట్లు కనపడింది. ఈ రోజుల్లో ఒక మంచి సినిమా తీసి హిట్టు కొట్టడం ఎంత కష్టమో నాగ్ చాలా బలంగా చెప్పారు. తన కొడుకు ముఖంలో మళ్లీ ఆనందం చూడడం గురించి.. 'తండేల్' రిలీజ్ రోజు వచ్చిన స్పందన గురించి నాగ్ మాట్లాడిన మాటలు గుండె లోతుల్లోంచి వచ్చినట్లు కనిపించాయి. కష్ట కాలంలో తమకు తోడుగా నిలిచి.. ఇప్పుడు 'తండేల్' ఫలితంతో అమితానందంలో ఉన్న అక్కినేని అభిమానుల గురించి కూడా నాగ్ హృదయపూర్వకంగా మాట్లాడారు. గత కొన్నేళ్ల నుంచి ఆశించిన హిట్లు లేక ఇటు అక్కినేని హీరోలు, అటు అక్కినేని అభిమానులు ఎంత వేదనకు గురయ్యారో నాగ్ మాటలతో స్పష్టంగా అర్థమైంది. చైతూకేమో థాంక్యూ, కస్టడీ లాంటి డిజాస్టర్లు పడితే.. అఖిల్ 'ఏజెంట్'తో దారుణమైన అనుభవాన్ని ఎదుర్కొన్నాడు. నాగ్ సైతం 'వైల్డ్ డాగ్', 'ఘోస్ట్' చిత్రాలతో కంగు తిన్నాడు. ఓవైపు వేరే పెద్ద ఫ్యామిలీస్‌కు చెందిన హీరోలు ఘనవిజయాలు అందుకుంటూ.. మార్కెట్ ఇంకా ఇంకా పెంచుకుంటూ పోతుంటే.. అక్కినేని వారి మార్కెట్ మాత్రం అంతకంతకూ కరిగిపోతూ లెగసీనే ప్రమాదంలో ప[...] పరిస్థితి కనిపించింది. ఇలాంటి టైంలో 'తండేల్' రూపంలో [...] మంచి విజయం దక్కడం ఇటు అక్కినేని ఫ్యామిలీకి, అటు [...] అభిమానులు గొప్ప ఉపశమనం. అదే నాగ్ మాటల్లో [...] ప్రతిబింబించింది. ఈ వేడుక చివర్లో నాగ్ అన్నట్లు 'తండేల్' [...] ఇచ్చిన ఉత్సాహంలో ఇక నుంచి అక్కినేని వారు వరుస హిట్లు [...] డెలివర్ చేస్తారేమో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**